వడదెబ్బపై అవగాహన

విశాలాంధ్ర-కొత్తవలస: మండలంలోని వియ్యంపేట పిహెచ్సీ పరిదిలోగల అప్పన్నపాలెం, దత్తి, దన్నినపేట గ్రామాల్లో వడదెబ్బ పై అవగాహన కల్పించారు. పిహెచ్సీ వైద్యలు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఉపాది పనులు చేస్తున్న కూలీల వద్దకు వెల్లి వడదెబ్బపై అవగాహన కల్పించారు. ఉదయం 10 గంటల తర్వాత, సాయంత్రం 4 గంటల ముందు బయట తిరగరాదని చెప్పారు. ప్రతీ ఒక్కరూ మంచినీళ్ల దగ్గర పెట్టుకోవాలని, గంట గంట కు నీరు తాగాలని తెలిపారు. గంజి, నిమ్మకాయ నీరు, ఓఆర్ఎస్ ద్రావణం ఎక్కువగా తీసుకోవాలన్నారు. దీర్ఘకాలిక సమస్యల ఉన్నవారు బయట తిరగరాదని హెల్త్ అసిస్టెంట్ సత్యారావు ప్రజలకు సూచించారు. నెత్తిన టోపీ, కంటి అద్దాలు దరించాలని కోరారు. కార్యక్రమమంలో ఆప్తాలమిక్ ఈశ్వరరావు, హెచ్ ఎస్ ఈశ్వర్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థుల గెలుపునకు సిద్ధం కావాలి

ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి మంత్రి బొత్స

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జిల్లాల్లో ఉన్న వైసీపీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి,మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. గురువారం పట్టణంలో ఒక కళ్యాణ మండపంలో వైసిపి విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వైవి సుబ్బారెడ్డి, బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. రానున్న పది రోజుల్లో విజయనగరం,శ్రీకాకుళం జిల్లాలలో సిద్ధం సభల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత కేవలం వైసీపీకే దక్కిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డిప్యూటీ సీఎం గిరిజనులకు ఇవ్వడం జరిగిందన్నారు. సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి అవినీతి లేని రాష్ట్రంగా ఉంచిందన్నారు. చంద్రబాబు అధికార వ్యామోహం కోసం అనేక ఎత్తుగడలను వేస్తున్నారని దీనిని ప్రజలందరూ గుర్తిస్తున్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలన్నారు.

పదవుల కోసం కాకుండా ప్రజల సేవ చేయడానికి కార్యకర్తలు అంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు దేశంలో ఎక్కడ అమలు చేయలేదన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎటువంటి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారో తెలపాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలకు అన్యాయం చేశారన్నారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి ఇల్లు లబ్ది పొందిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అనేక మెడికల్ కాలేజీ లను తీసుకొని రావడం జరిగిందన్నారు. జిల్లాలో బీసీలకు కేటాయించిన టికెట్లను వారికే ఇచ్చిన ఘనత వైసీపీకే దక్కిందన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర,డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు శిష్టకరణం కార్పొరేషన్ చైర్మన్ అనూష పట్నాయక్, మహంతి పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు

సంపద సృష్టి. సంక్షేమ పథకాలు అందించిన ఘనత చంద్రబాబుదే

విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీ భరత్

విశాలాంధ్ర-వేపాడ: రాష్ట్ర అభివృద్ధి దృష్ట్యా సంపద సృష్టించడంతోపాటు సంక్షేమ పథకాలు అందించిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని విశాఖ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి శ్రీ భరత్ అన్నారు. మండలంలోని వీలుపర్తి గ్రామంలో గురువారం మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయహో బీసీ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అధికార వైసిపి ప్రభుత్వం నవరత్నాల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేసి అప్పుల ఊబిలోకి నెట్టేసిందన్నారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు పెట్టే యాజమాన్యాలపై సైకోలా జగన్ ప్రవర్తించడంతో వచ్చిన కంపెనీలు తిరిగి పోయేలా చేసిన ఘనత ఈ ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు.ఇకనైనా ప్రజలు గ్రహించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే దిశగా చంద్రబాబు నాయుడు చేయగలరని అందుకు తెలుగుదేశం పార్టీని రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని యువతకు పిలుపునిచ్చారు. అలాగే ఎస్.కోట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ళ లలిత కుమారి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ, నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త ఒబ్బిన సత్యనారాయణ, ఎస్ కోట వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధా రాజులు మాట్లాడుతూ శృంగవరపుకోట నియోజకవర్గం విశాఖ పార్లమెంటు పరిధిలో ఉన్నప్పటికీ జిల్లాకు చెందిన కొందరు స్వార్ధపరులు వారు స్వార్ధ రాజకీయాలు చేసి విశాఖలో కలవకుండా చేసి వారి స్వార్థ బుద్ధిని చూపించుకున్నారని, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకుంటే ఎస్ కోట నియోజకవర్గం విశాఖ జిల్లాలో చంద్రబాబు నాయుడు కలిపేస్తారని ఈ విషయాన్ని ఓటర్లు గుర్తించి తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని అన్నారు. ముందుగా జయహో బీసీ సభకు విచ్చేసిన నాయకులకు గ్రామ సర్పంచ్ దంపతులు శానాపతి లీల అప్పారావు, పూల వర్షం కురిపించి హారతులు పట్టి కుంకుమ దిద్ది మహిళ కోలాటంతో పాటు బాణాసంచా కాల్చి ఘన స్వాగతం పలికారు. సభ అనంతరం అభ్యర్థులు గ్రామంలో సుడిగాలి పర్యటన చేసి ఇంటింటి ప్రచారం నిర్వహించి తెలుగుదేశం ప్రభుత్వం గెలిపినకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు సుంకర అప్పారావు, పలువురు నాయకులు కార్యకర్తలు జన సైనికులు వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయహో బీసీ సభను విజయవంతం చేశారు.

త్వరితగతిన తాత్కాలిక కోర్టు భవనాన్ని సిద్ధం చేయించాలి

జూనియర్ సివిల్ జడ్జి సబ్బవరపు వాణి

విశాలాంధ్ర -శృంగవరపుకోట: శృంగవరపుకోటలో తాత్కాలిక అద్దె ప్రాతిపదికన తీసుకున్న భవనంలో కోర్టుకు అవసరమైన విధంగా భవనాన్ని సిద్ధం చేయించాలని జూనియర్ సివిల్ జడ్జి కుమారి సబ్బవరపు వాణి న్యాయవాదులకు సూచించారు. ఎస్.కోట బార్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శి జి.సూరిదేముడు, బి.సత్యనారాయణ ఆధ్వర్యంలో న్యాయవాదులతో తాత్కాలిక కోర్టు నిర్మాణ పనులపై జూనియర్ సివిల్ జడ్జి వాణి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వాణి మాట్లాడుతూ ఎస్.కోటలో ప్రస్తుతం నిర్వహిస్తున్న కోర్టు భవనం శిథిలావస్థకు చేరినందున అద్దె భవనంలోకి మారేందుకు గాను గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పంపిన నివేదిక మేరకు గౌరవ హైకోర్టు వారు ఉత్తర్వులు మంజూరు చేశారని వెల్లడించారు. ఇదే విషయాన్ని సంబంధిత తాత్కాలిక అద్దె భవనం యజమానికి తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేయించాలని భవన యజమానిని ఆదేశించారు. అనంతరం జూనియర్ సివిల్ జడ్జి, న్యాయవాదులు ఎస్.కోట పట్టణంలోని అలంకార్ థియేటర్ సమీపంలో అద్దె ప్రాతిపదికన తీసుకున్న సాయికృష్ణ కళ్యాణ మండపం భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.సూరిదేముడు, కార్యదర్శి బి.సత్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు అల్లు సత్యాజీ, టీటీవి రమానాజీ, గేదెల ప్రకాష్, ఎం.దొరబాబు, బి.త్రిమూర్తులు, డబ్ల్యు.ఎన్.శర్మ, వారాది ఈశ్వరరావు, టీవీఆర్ మూర్తి, బీవీఎస్ రామారావు, ఆర్.సత్యనారాయణ జి.చిట్టిబాబు, బొడబళ్ల రామకృష్ణ, ఎం.అప్పారావు, ఎల్.అప్పారావు, బొడ్డు వెంకటరావు, బొబ్బిలి రామకృష్ణ, కోర్టు సూపరింటెండెంట్ సంపత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర-మెంటాడ: మెంటాడ మండలంలో అక్రమంగా నాటు సారా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేశామని ఆంధ్ర ఎస్సై బొడ్డు దేవి ప్రకటన తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు ప్రకారం గురువారం ముందస్తు సమాచారం మేరకు మెంటాడ మండలం పిట్టాడ పంచాయతీ చెందిన వాణిజ గ్రామ శివారులో అక్రమంగా బియప్పు సారా తరలిస్తున్న విశాఖ జిల్లా అనంతగిరి మండలం చెందిన వ్యక్తిని ఆంధ్ర స్టేషన్ సిబ్బంది తో అదుపులోనికి తీసుకున్నమన్నారు. అతని నుండి సుమారుగా 60 లీటర్లు సారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఆమె తెలిపారు.

ఆరో తరగతి ప్రవేశాలకు 21న అర్హత పరీక్ష

విశాలాంధ్ర-దెంకాడ: ఆదర్శ పాఠశాల అక్కివరం(మోడల్ స్కూల్) ప్రవేశాలకు హాల్ టికెట్లు విడుదల పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్ కుమార్ వచ్చే విద్యా సంవత్సరం 2024-25కు గానూ రాష్ట్రంలో ఉన్న 164 ఏపీ ఆదర్శ పాఠశాల అక్కివరం(మోడల్ స్కూల్)ల్లో ఆరో తరగతిలో ప్రవేశాలకు సంబంధించి ఏప్రిల్ 21 న అర్హత పరీక్ష నిర్వహిస్తున్నామని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు అన్ని మండలాల్లోని ఆదర్శ పాఠశాలల్లో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ హాల్ టికెట్లు https://cse.ap.gov.in/ లేదా https://apms.apcfss. in/Student Login.do వెబ్ సైట్ల నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. ప్రవేశ పరీక్ష ఐదో తరగతి స్థాయిలో ఉంటుందని, తెలుగు/ ఇంగ్లీషు మాధ్యమాల్లో రాయవచ్చని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్ కుమార్ తెలిపారు.

జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శం : తేజారాణి

విశాలాంధ్ర -భోగాపురం: మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమని బీఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి ఎరుకొండ తేజారాణి అన్నారు. గురువారం ఆ పార్టీ నెల్లిమర్ల నియోజ కవర్గం అధ్యక్షులు ఎరుకొండ వెంట రావు తన స్వగృహంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో ఆమె జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా ఆయన చిత్రం పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణకు పూలే ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సును కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.ఆయన ఆలోచనలను పాలక ప్రభుత్వాలు నడిపిం చినపుడే ఆత్మగౌరవం తో అందరు సమానంగా ఉంటారని తేజారాణి అన్నారు. కార్యక్రమంలో బి.ఎస్.పి నాయకులు చందాల చిన్నారావు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా కె వి ఎస్ లాడ్జి, హోటల్ ప్రారంభం

పాల్గొన్న ఎంపీ లు వైవి సుబ్బారెడ్డి, బెల్లాన చంద్రశేఖర్ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: విజయనగరం నగరం నడిబొడ్డున ఆధునిక హంగులతో మయూరి టిఫిన్స్ వెనుక గల తిరుమల, మెడికవర్ ఆసుపత్రి ఎదురుగా కెవిఎస్ లాడ్జిని, హోటల్ ను రాజ్యసభ సభ్యులు వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి చేతుల మీదుగా గురువారం ఉదయం ప్రారంభోత్సవం చేశారు. హోటల్ అధినేత కుప్పిలి శ్రీను దంపతులు అతిథులకు సాదర స్వాగతం పలికారు. మంగళ వాయిద్యాలు మధ్య, వేదమంత్రాలు నడుమ పురోహితులు అతిథులతో ప్రారంభోత్సవ వేడుకలు నిర్వహించారు. విశాలమైన ప్రాంగణంలో 40 ఏసీ గదులు, బ్యాంకట్ హాల్, సూట్ రూమ్ తో అందరికీ అందుబాటు ధరలతో ఈ హోటల్ ను ప్రారంభించామని ప్రొప్రైటర్ కుప్పిలి శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, విజయనగరం జడ్పీ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు, విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ నగర మేయర్ వి. విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్ బాబు, మాజీ ఎమ్మెల్యే మల్లా విజయప్రసాద్, గజపతినగరం ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, దెంకాడ ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, బండపల్లి ఎంపీపీ సిహెచ్ చల్లంనాయుడు, గుర్ల జడ్పిటిసి చీర అప్పలనాయుడు, గజపతినగరం జడ్పిటిసి గార తౌడు, విఎంసి 32 వ వార్డు కార్పొరేటర్ బి లక్ష్మి, జీవీఎంసీ 60 వార్డు కార్పొరేటర్ పివి సురేష్, పి ఎస్ ఆర్ కాంప్లెక్స్ చైర్మన్ పాకలపాటి సన్యాసిరాజు, తిరుమల హాస్పిటల్ చైర్మన్ కే తిరుమల ప్రసాద్, సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి చైర్మన్ ఏ శ్రీరామ్ మూర్తి, నెల్లిమర్ల జెడ్పీటీసీ గేదెల సన్యాసియుడు, మయూర హోటల్ ప్రొప్రైటర్ వై బాబురావుతోపాటు పలువురు రాజకీయ, వ్యాపార ప్రముఖులు, అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం

మంత్రి బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర-చీపురుపల్లి : పేదల సంక్షేమమే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. చీపురుపల్లి నియోజకవర్గం చీపురుపల్లి మండలంలో రావివలస, పేరిపి, గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి బొత్సతో పాటూ పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ జిల్లా పరిషత్ చైర్మెన్ మజ్జి శ్రీనివాసరావు, మీసాల వరహాలు నాయుడు, యువ నాయకులు డాక్టర్ బొత్స సందీప్ లు పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు అన్నారు. రాష్ట్రంలో రైతుల బాగుకు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేశామన్నారు. దేశంలోని ప్రతిష్టాత్మకంగా వాలంటీర్ వ్యవస్థను గ్రామ సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేసి దేశంలోనే మొదటి స్థానంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిలిచిందన్నారు. జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమం అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చేయలేకపోయిందని మంత్రి ప్రశ్నించారు. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా అభివృద్ధి సంక్షేమాన్ని చేసుకుంటూ ప్రజల హృదయాల్లోకి చొచ్చుకొని పోతున్న జగన్మోహన్ రెడ్డి అతని ఆదరణను చూసి ఓర్వలేక భవిష్యత్తులో తమ పార్టీ కనుమరుగవుతుందన్న భయంతో నారా చంద్రబాబు నాయుడు తప్పుడు ప్రగల్భాలు పలుకుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చీపురుపల్లి నియోజకవరల్గం నుండి తాను అసెంబ్లీకి, పార్లమెంటుకు చంద్రశేఖరును ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి పంపించాలని ఆయన కోరారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధిపథం వైపు నడిపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. నిరంతరం ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో యువ నాయకులు బెల్లాన వంశి ,చీపురుపల్లి మండల నాయకులు ఇప్పిలి అనంత్ వలిరెడ్డి శ్రీను, మీసాల వరహాల నాయుడు బెల్లాన త్రినాథ్ , మండలం ముఖ్య నాయకులు, రెండు గ్రామాల ఎంపీటీసీ లు, సర్పంచ్ లు, ప్రజలు హాజరయ్యారు.

కొత్త ధర్మపురిలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల , ఎంపీ బెల్లాన ప్రచారం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నగరంలోని కొత్త ధర్మపురిలో జరిగిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ పాల్గొన్నారు. తమ ప్రాంతానికి వస్తుంటే ప్రజల్లో ఆనందం వ్యక్తం అయింది. భారీసంఖ్యలో మహిళలు ఎదురేగి స్వాగతం పలికారు. మంగళహారతి ఇచ్చి విజయ తిలకాలను దిద్దారు. డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో సందడిగా ఎన్నికల ప్రచారం సాగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా చేసుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన రంజికమైన పాలన అందించారన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో ప్రభుత్వ పథకాలను నేరుగా అందించిన ఘనత ఆయన దేనని అన్నారు. వాలంటరీ వ్యవస్థ ద్వారా అవినీతి రహితంగా ప్రభుత్వ పథకాలను అందించారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో పారదర్శక పాలనను చూసి చంద్రబాబు తట్టుకోలేకపోతున్నాడని అన్నారు. అందుకే వాలంటరీ వ్యవస్థ పై అక్కసు వెళ్ళగక్కుతున్నాడని అన్నారు. తెలుగుదేశం పై ప్రజలలో నమ్మకం పోయిందని, అదే పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి పై అపారమైన నమ్మకాన్ని అభిమానాన్ని ప్రజలు పెంచుకొని అక్కున చేర్చుకుంటున్నారని అన్నారు. ఏ ప్రాంతానికి వెళ్లినా తమకు అపూర్వ ఆదరణ లభిస్తుందని, ఇదే జగన్మోహన్ రెడ్డి పాలనకు నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. మరోసారి పార్లమెంట్ సభ్యునిగా తనను, శాసనసభ్యుడిగా కోలగట్ల వీరభద్ర స్వామిని గెలిపించినట్లయితే మరింత అభివృద్ధి సంక్షేమం ప్రజల ముంగటికే వస్తుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మేయరు విజయలక్ష్మి మాట్లాడుతూ నగరం అభివృద్ధి చెందిందంటే అందుకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామే కారణమన్నది ఏ ఒక్కరు కాదనలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పతివాడ గణపతి రావు, డివిజన్ ఇంచార్జ్ కనకల కృష్ణ, జోనల్ ఇంచార్జ్ బొద్దాన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకుంటేనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు

కూటమి విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్

విశాలాంధ్ర-శృంగవరపుకోట : నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకుంటేనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు మారుతుందని టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ అన్నారు. ఎస్.కోట శ్రీనివాసకాలనీలో కూటమి ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా షిర్డీసాయి బాబా గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాయకులతో కలిసి ఆ ప్రాంతంలోని ఇంటింటికి వెళ్లి కూటమి అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు కరపత్రాల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి లలితకుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస్ అవినీతిపై విమర్శలు గుప్పించారు.ఇలాంటి పరిస్థితి మళ్ళీ పునరావృత్తం కాకుండా ఉండాలంటే త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా ఉన్న తనకు, ఎంపీ అభ్యర్థిగా ఉన్న శ్రీ భరత్ బాబుకి ఓట్లు వేసి కూటమి విజయానికి సహకరించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్ర దశ, దిశ ప్రజల భవిష్యత్ మారుతుందన్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో పెట్టి అభివృద్ధిని మరిచిపోయిందని, అభివృద్ధి జరగాలంటే తప్పకుండా తెలుగుదేశం పార్టీకి ఓటేయాలని కోరారు. ఎమ్మెల్యేకి, ఎంపీకి రెండు ఓట్లు సైకిల్ కి వేసి మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. విశాఖ పార్లమెంట్ ఉమ్మడి పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ భరత్, శృంగవరపుకోట నియోజకవర్గ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ, జనసేన నేత వబ్బిన సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి, గ్రామ టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు ఇంటింటికి తిరుగుతూ" బాబు సూపర్ 6" మ్యానిఫెస్టోలో ఉన్న పథకాలను ప్రతి ఒక్కరికి వివరించి, 2024లో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు.

మాధవి జన విజయ యాత్ర కు జనం బ్రహ్మరథం



విశాలాంధ్ర-పూసపాటిరేగ : నెల్లిమర్ల నియోజకవర్గంలో జన విజయయాత్ర సందర్భంగా జనసేన-తెలుగుదేశం-బీజేపీ నాయకులు, కార్యకర్తలతో నేడు పూసపాటి రేగ మండలంలోని, తొత్తడం, గుంపాం గ్రామాలలో జరిగింది. ప్రతి గడప తాకి, కూటమికి మద్దతు తెలియజేయాలని గాజు గ్లాసు గుర్తుకి ఓటు వేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకొని వెళ్లేలా తమ వంతు కృషి చేయాలని లోకం మాధవి కోరారు.నెల్లిమర్ల నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా నిలబెట్టడానికి అభివృద్ధికి బాటలు వేస్తానని ఎన్డీఏ కూటమి అభ్యర్థి లోకం మాధవి తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి నియంత పాలనకి చెరమ గీతం పాడే సమయం ఆసన్నమైందని ప్రజలందరూ కలిసికట్టుగా పని చేసి వైసీపీ ప్రభుత్వాన్ని పాలద్రోలాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మహంతి చిన్నం నాయుడు , నెల్లిమర్ల నియోజకవర్గం, మాజీ జెడ్పిటిసి పతివాడ అప్పలనారాయణ, పూసపాటి రేగ తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు మహంతి శంకర్రావు, జనసేన పార్టీ పూసపాటి రేగ మండల అధ్యక్షులు జలపారి శివ, జనసేన పార్టీ మండలం సీనియర్ పతివాడ శ్రీనివాస్ గుడివాడ జమరాజు, తెలుగుదేశం నాయకులు కొత్తకోట వెంకటరమణ, ఏనుగంటి రాకేష్ షర్మ, విక్రమ జగన్నాధం, దండా భూలోక, అప్పల నారాయణ , బొంతు రవికుమార్ బొంతు ఉమాదేవి, ఆకిరి ప్రసాద్ రావు, కానిమెట్ట సర్పంచ్ కూనసెట్టి గోవింద రావు, జోగులు, దంతులూరి సూర్యనారాయణ రాజు , లంకలపల్లి శ్రీనివాసరావు, పసుపులేటి గోపి పసుపులేటి శ్రీనివాసరావు, మోహన్, పిన్నింటి సన్యాసి నాయుడు, సోంబాబు,మూగి శ్రీనివాస్, జనసేన సీనియర్ నాయకులు చల్లవాని తోట ప్రెసిడెంట్ పతివాడ శ్రీనివాస్, జనసేన, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా యూపీ రాజు



విశాలాంధ్ర-రాజాం : రాజాం నియోజకవర్గంలోని జనసేన నాయకుడు యుపి రాజు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న ఆయన అంచెలంచెలుగా కీలక పదవులు చేపడుతున్నారు. జనసేన పార్టీ సేవాదళ్ సభ్యునిగా, విజయనగరం పార్లమెంటరీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యునిగా ఆయన కొనసాగుతున్నారు. తాజాగా పార్టీ అధిష్టానం జరిపిన నియామకాల్లో ఆయనకు జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి దక్కింది. ఆయనకు పలువురు జనసైనికులు అభినందనలు తెలిపారు.

ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణంలో ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఎస్.కోటలో గల ముస్లిం వీధిలోని మస్జిద్ నుండి పుణ్యగిరి రోడ్డులో ఉన్న ఈద్గా వరకు ముస్లిం సోదరులు ర్యాలీగా వెళ్లి ఈద్గాలో మస్జీద్ పెద్ద ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం చిన్నారులు, పెద్దలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అలాగే ముస్లిం కుటుంబాలలోని పేదలకు పలువురు ముస్లిం పెద్దలు ఆర్ధిక సాయం అందజేశారు.

ఓటర్లు వెరిఫికేషన్ వేగవంతం చేయాలి

కూటమి అభ్యర్థి పూసపాటి అదితి

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ న్యూస్: విజయనగరం నియోజకవర్గం క్లస్టర్ 7, 8 పరిధిలో గల వార్డు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్పొరేటర్ అభ్యర్థులు, యూనిట్ ఇంచార్జ్, బూత్ ఇంచార్జ్ లతో విజయనగరం శాసనసభ తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ వెరిఫికేషన్ చేయుట, కుటుంబ సాధికార సారధులు (కెఎస్ఎస్) నియామకం పూర్తి చేయడం, 85 ఏళ్ళు దాటిన ఓటర్లును గుర్తించి వివరాలు సేకరించడం, డబుల్ ఎంట్రీ ఓటర్లు గుర్తించడం 18-24 సం.ల వయస్సు గల కొత్త ఓటర్లు గుర్తించి సదరు వివరాలు త్వరగా పార్టీ కార్యాలయానికి అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో నగర పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు , 7, 8 క్లస్టర్ ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతీరావు పూలె కి నివాళులు

విశాలాంధ్ర -విజయనగరం అర్బన్: మహాత్మా జ్యోతిరావు పూలె జయంతి సందర్భంగా తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి లోక్‌సభ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు, శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు గురువారం కలెక్టర్ కార్యాలయం దగ్గరలో గల మహాత్మా జ్యోతిరావు పూలె విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముందుగా అశోక్ బంగ్లాలో మహాత్మా జ్యోతిరావు పూలె చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదితి గజపతి రాజు మాట్లాడుతూ జ్యోతిరావు పూలె బడుగు బలహీన వర్గాల పురోగతి కోసం ఎంతో కృషి చేసారని, ముఖ్యంగా మహిళలు చదువుకోవాలని వారు పురోగతిపధంలో ఉంటె సమాజం బాగుంటుందని, అదేవిధంగా బాల్యవివాహాలు జరపకూడదు అని పోరాటం చేసారన్నారు. ఆయనను స్మరించుకుని ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని తెలియజేసారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

విశాలాంధ్ర-వంగర : మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో గ్రామాల్లో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు సౌకర్యాలు కరువయ్యావి. ఉపాధి కూలీల పని చేసే ప్రదేశాల్లో. అధికారులు టెంట్లు ఏర్పాటు చేయకపోవడంతో. ఉపాధి కూలీలు ఎండకు తట్టుకోలేక ఏ చెట్టు కింద నీడకు తల దాచుకుంటున్నారు. అలాగే ఉపాధి కూలీలు పనిచేసే సమయంలో ప్రమాద వస్తూ ఏ చిన్నపాటి గాయాలైన ప్రధమ చికిత్స చేసేందుకు ప్రధమ చికిత్స కిట్లు లేకపోవడంతో కూలీలు భయాందోళనకు గురవుతున్నారు. అలాగే కూలీలు పనిచేసే ప్రదేశాల్లో నీటి సౌకర్యం లేకపోవడంతో ఉపాధి కూలీలు తీసుకుని వెళ్లిన కొద్దిపాటి నీటితో దాహాన్ని తీర్చుకోక తప్పదని వారిలో గుసగుసలు వినిపిస్తున్నాయి . ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉపాధి కూలీలు పనిచేసే ప్రదేశాల్లో టెంట్లు ప్రధమ చికిత్స కిట్లు. తాగేందుకు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఉపాధి కూలీలు అధికారులకు విన్నవించుకుంటున్నారు.

పాత బొబ్బిలిలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన ప్రచారం



విశాలాంధ్ర-బొబ్బిలి : 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణం 1 , 2 వ వార్డులకి సంబంధించి పాతబొబ్బిలిలో తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన గడప గడపకి వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే గా తనను ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్య క్రమంలో 1, 2వ వార్డుల ఇన్చార్జులు మింది రమాదేవి, మాజీ కౌన్సిలర్ సిరిపురపు ధనలక్ష్మి, సిరిపురపు వేణు, అధ్యక్షులు రాంబార్కి.శరత్ బాబు ,మాజీ ఏఎంసీ చైర్మన్ పువ్వల.శ్రీనివాసరావు, పట్టణ ఫ్లోర్‌లీడర్ గెంబలి.శ్రీనివాసరావు, నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ గిరిడ అప్పలస్వామి, జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సంచాన గంగాధర్, జనసేన పార్టీ నాయకులు లంక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డా. బొత్సా ఝాన్సిలక్ష్మి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: అభయ ఆంజనేయ స్వామి దేవాలయం లో మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ లక్ష్మి పుట్టిన రోజు సందర్భంగాఅన్నదానం కార్యక్రమం, స్వామి కి ఉదయం పంచామృత అభిషేకం, కదళి ఫలాలుతో ప్రత్యేక అలంకరణ సేవ నిర్వహించారు, కనక మహాలక్ష్మి అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం స్వీట్స్, పరమాన్నం, అరటిపళ్ళు, మజ్జిగా పంచిపెట్టారు. నగర పరిధిలో ఉన్న ప్రేమ సమాజం లో గల 150 మంది వృద్ధులకు బట్టలు, పళ్ళు, రొట్టెలు పంచి పెట్టారు. గత నెల రోజుల నుండి చల్లటి మజ్జిగ మంచి నీటిని సత్య డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేశారు. పేదలకు 200 చీరలు దానం చేశారు. ఈ కార్యక్రమం చేపట్టిన సత్య గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్స్ డైరెక్టర్ మజ్జి శశి భూషణ్ రావు , కెప్టెన్. మీసాల.సత్యవేణీ, ఉదయ్ కిరణ్ , సత్య డిగ్రీ కళాశాల ఎన్.సి. సి. కాడెట్స్ ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించాం..మళ్లీ గెలిపించండి

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఈ ఐదేళ్లలో అర్హులైన వారందరికీ ఎటువంటి అవినీతి లేకుండా సంక్షేమ పథకాలను అందించాం. నియోజకవర్గంలోని 86వేల కుటుంబాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదుకున్న విషయాన్ని వెల్లడించారు. మంచి జరిగితేనే ఓటు వేయండని అడగడానికి వచ్చామని, మీ అందరికీ సంక్షేమ పథకాలు అందాయా? లేదా? అని ప్రజలను ప్రశ్నించగా అందరూ చక్కటి పాలన అందిందని చెప్పారు. ఇక గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లను వేసి ఎమ్మెల్యేగా తనను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీ లక్ష్మిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు అభ్యర్థించారు. ఎస్.కోట మండలం, రేవళ్లపాలెం, మామిడిపల్లి, సీతారాంపురం గ్రామంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు గురువారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలు జగనన్న అందించిన సంక్షేమాలు ప్రతి ఇంటికి చేరాయని గుర్తు చేశారు. అవినీతి రహిత పాలన ఒక జగనన్న పాలలోనే సాధ్యం అయ్యిందనీ స్పష్టం చేశారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత సంక్షేమ పథకాలు అమలు ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. అహర్నిశలు పేదల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు పేదలకు అందవని, జన్మభూమి కమిటీలు మళ్లీ విజృంభించి దోచుకుంటాయని హెచ్చరించారు. కాబట్టి ప్రతి ఒక్కరూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే మంచిదనే విషయాన్ని గుర్తించి వైసీపీ తరుపున ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను, విశాఖ ఎంపీ అభ్యర్థి ఝాన్సీ లక్ష్మిని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. జెడ్పిటీసీ ఎం.వెంకటలక్ష్మి మాట్లాడుతూ టీడీపీ కూటమి కట్టి మాయమాటలతో వస్తున్నారు.. వారిని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. మన రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా పింఛన్లు, సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్సార్సీపీ అభ్యర్థులను రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫోక్, కల్చరల్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, రేవళ్లపాలెం ఎంపీటీసీ చప్ప లత, మండల పార్టీ అధ్యక్షులు మోపాడ కుమార్, సర్పంచులు కూనిరెడ్డి వెంకటరావు, యామినీదేవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పార్వతి, నాయకులు గండి చంద్రరావు, అబద్దం, జేసీఎస్ మండల ఇంచార్జి వాకాడ సతీష్ స్థానిక నాయకులు, కార్యకర్తలు, ముఖ్యనాయకులు, సోషల్ మీడియా కన్వీనర్లు పాల్గొన్నారు.

టీడీపీకు పూర్వ వైభవం బీసీలతోనే సాధ్యం

మాజీ మంత్రి కోండ్రు

విశాలాంధ్ర-రాజాం: మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో రాజీపేట సర్పంచ్ రఘుమండల గణపతి, మాదుగుల జయరాం అధ్యక్షతన రాజాం మండలం రాజీపేట గ్రామంలో "జయహెూ బీసీ" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కోండ్రు మురళీమోహన్ సూపర్ సిక్స్, బీసీ డిక్లరేషన్ లపై ప్రజలకు వివరించారు.రిజర్వేషన్ కుదించి బీసీలను దగా చెయ్యడమేనా జగన్ రెడ్డి చెప్పే బీసీ సంక్షేమం అని వైసీపీని ప్రశ్నించారు. బీసీలకు వైసీపీ పాలనలో చేసిన ద్రోహం వారిని దశాబ్దాల కాలం పాటు కొలుకోనీయకుండా చేసారన్నారు.వైసీపీ పార్టీని ఓడించి టీడీపీ అధికారంలోకి వచ్చినపుడు మాత్రమే బీసీలకు న్యాయం జరుగుతుం దన్నారు. ఓటర్లుగా మాత్రమే మిగిలిపోయిన బీసీలకు అన్న ఎన్టీఆర్ రాజ్యాధికారం కల్పించారని అదే బాటలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నడిచారన్నారు. తెదేపాకు పూర్వ వైభవం బీసీల తోనే సాధ్యం అని కోండ్రు అన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,గురవాన నారాయణరావు, వంగా వెంకటరావు, దుప్పాలపుడి శ్రీనివాసరావు, నంది సూర్యప్రకాశరావు, జనసేన నాయకులు ఉర్లాపు పోలీరాజు, బిజెపీ నాయకులు కోటగిరి నారాయణరావు, రంజిత్ తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

దాహార్తిని తీరుస్తున్న చలివేంద్రాలు

విశాలాంధ్ర-మెంటాడ: భయంకరమైన ఎండలో ప్రయాణం చేస్తున్న అనేకమంది ప్రజలకు మండలంలో ఆయా ప్రదేశాలలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలు ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని ఎంపీడీవో లక్ష్మి భాయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోనీ ఆయా సచివాలయం పరిధిలోని ప్రజల సంచరించు ప్రదేశాలలో చలివేంద్రమును ఏర్పాటు చేయాలని గ్రామస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఈ చలివేంద్రాలను మండలంలో ఉన్న ప్రజలు రైతు కూలీలు, ప్రయాణం చేసే ప్రయాణికులు, స్కూల్ పిల్లలు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ప్రస్తుతం మండలంలో వేడి అధికంగా ఉన్నందున ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండలం లోని మెంటాడ జి.టి.పేట పిట్టాడ ఆంద్ర ఆగూరు మొదలగు అన్ని పంచాయతీ సచివాలయ పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. మండలంలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు చారిటబుల్ ట్రస్టులు యువకులు ముందుకు వచ్చి ఇలాంటి చలివేంద్రాలు మరెన్నో ఏర్పాటు చేస్తే ప్రజలకు వేసవి తాపం నుండి విముక్తి పొందుతారని అన్నారు.

పేరాపురం వైసిపి నాయకులు జనసేన లో చేరిక

విశాలాంధ్ర-భోగాపురం : రోజురోజుకు వైసిపి నుంచి జనసేనలోకి వలసలు పెరుగుతూనే ఉన్నాయి. పేరాపురం వైసిపి నాయకులు గురువారం జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ముంజేరు జనసేన పార్టీ క్యాంపు కార్యాలయంలోలోకం మాధవి ఆధ్వర్యంలో పేరాపురం వైసీపీ కి చెందిన ముఖ్య నాయకులు అయిన రౌతు నర్సింగరావు, వార్డ్ మెంబెర్ రౌతు భాస్కర్ రావు వారి అనుచర గణం జనసేన పార్టీలోకి తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీ పాలన కి విసుగు చెంది పోయామని ,నెల్లిమర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో పేట్టే శక్తి లోకం మాధవి కే ఉందన్నారు. ఆమెతోనే తమ ప్రయాణం అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లావాని తోట సర్పంచ్ పతివాడ శ్రీనివాస్, బూర సతీష్ ,కొలచన రమేష్,కొలచన శరత్, బూర సూరష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

విశాలాంధ్ర-వంగర : మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో గ్రామాల్లో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు సౌకర్యాలు కరువయ్యావి. ఉపాధి కూలీల పని చేసే ప్రదేశాల్లో. అధికారులు టెంట్లు ఏర్పాటు చేయకపోవడంతో. ఉపాధి కూలీలు ఎండకు తట్టుకోలేక ఏ చెట్టు కింద నీడకు తల దాచుకుంటున్నారు. అలాగే ఉపాధి కూలీలు పనిచేసే సమయంలో ప్రమాద వస్తూ ఏ చిన్నపాటి గాయాలైన ప్రధమ చికిత్స చేసేందుకు ప్రధమ చికిత్స కిట్లు లేకపోవడంతో కూలీలు భయాందోళనకు గురవుతున్నారు. అలాగే కూలీలు పనిచేసే ప్రదేశాల్లో నీటి సౌకర్యం లేకపోవడంతో ఉపాధి కూలీలు తీసుకుని వెళ్లిన కొద్దిపాటి నీటితో దాహాన్ని తీర్చుకోక తప్పదని వారిలో గుసగుసలు వినిపిస్తున్నాయి . ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉపాధి కూలీలు పనిచేసే ప్రదేశాల్లో టెంట్లు ప్రధమ చికిత్స కిట్లు. తాగేందుకు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఉపాధి కూలీలు అధికారులకు విన్నవించుకుంటున్నారు.

ఫ్యాన్ గర్తుకు ఓటేసి వైసీపీని గెలిపించాలి

ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - బొబ్బిలి: పురపాలక సంఘం పరిధిలో గొల్లపల్లిలో 2వ రోజు గురువారం సార్వత్రిక ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు ఎన్నికల ప్రచారానికి ఓటరు లు నుండి విశేష స్పందన లభించింది..ప్రతి గడపకు ఎమ్మెల్యే శంబంగి వెల్లి ఆ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం చేసిన మంచిని వివరిస్తూ రాబోయే ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు హక్కును ఫ్యాను గుర్తుపై వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ రావు, వైస్ చైర్మన్ చెలికాని మురళీకృష్ణ రావు, గొలగాని రమాదేవి, జెసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్, రేజేటి విశ్వేశ్వరరావు, వైసిపి యూత్ అధ్యక్షులు శంబంగి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు ఒక్కపూట పెట్టాలి

విశాలాంధ్ర-బొబ్బిలి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులు ఒక్కపూట పెట్టాలని, మండుటెండల్లో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి గోపాలం డిమాండ్ చేశారు. మండలంలోని ఎం.బూర్జవలస, కొత్తపెంటలో ఉపాధి కార్మికులతో సమావేశం నిర్వహించి ఒక్కపూట పనులు పెట్టాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని విమర్శించారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో రెండు పూటల పని చేయాలంటే వేతనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పని చేసే చోట నీడ, మంచినీటి సౌకర్యం కల్పించాలని, కనీస వేతనం రూ.304 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు పూటల పని పెడితే పోరాటం చేస్తామన్నారు.

ఎస్‌టియు ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: మహాత్మజ్యోతిరావు జయంతిని కలెక్టరేట్ వద్ద ఉన్న పూలే విగ్రహం వద్ద ఎస్ టి యు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే జోగారావు చిప్పాడ సూరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ఆలోచనలను పూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ వి గోవిందరావు ఆర్థిక కార్యదర్శి బి ఈశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యులు పి రమణ తదితరులు పాల్గొన్నారు.

అండగా ఉంటా... మద్దతు తెలపండి.. ఎన్డీఏ ని గెలిపించండి

చీపురుపల్లి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు

విశాలాంధ్ర-చీపురుపల్లి: ఎన్నికల ప్రచారంలో భాగంగా చీపురుపల్లి నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్‌లో స్థానికంగా ఉన్న కళింగ వైశ్య సామాజికవర్గ పెద్దలు వద్దాది రాజారావు, కందుల కృష్ణారావు, పట్నాన వెంకటరమణ, సుంకరి శ్రీరామ్మూర్తి, సూరి కామేశ్వరరావు, వెంకట గణేష్ (ఎన్‌విజి), చిలకయ్య, గుడ్ల నరసింహులు, కృష్ణారావు, కింతలి గోవిందరావు, బెల్ల శ్రీనివాసరావు తదితరులను ఎన్డీఏ కూటమి చీపురుపల్లి అసెంబ్లీ అభ్యర్థి కిమిడి కళా వెంకటరావు మర్యాద పూర్వకంగా కలిసి మద్దతు తెలపాలని కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చీపురుపల్లి అసెంబ్లీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కిమిడి కోరారు. సందర్భంగా కిమిడి మాట్లాడుతూ చీపురుపల్లి నియోజకవర్గం లో వ్యాపారస్తులకు ఏ విధమైన ఇబ్బందులు, ఆటంకాలు లేకుండా చూస్తానని అన్నిరకాలుగా వ్యాపారాలకు ప్రభుత్వం నుంచి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకుంటానని అన్నారు. వ్యాపా రస్తులకు తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. ఏ ఒక్కరికి ఏ వ్యక్తికి ఏ శక్తికి భయపడకుండా తమ వ్యాపా రాలను నిరాటం కంగా కొనసాగించు కోవాల ని అన్నారు. తాను కూడా వ్యాపారుస్తుడ్నేనని వ్యాపారంలో ఉన్న ఒడిదుడుకులు, లావాదేవీలు, కష్టనష్టాలు, తనకు తెలుసునని కిమిడి అన్నారు. కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కళావెంకటరావు. కిమిడి రామ్ మల్లిక నాయుడు రౌతు రమేష్ నాయుడు రౌతు కాపు నాయుడు హారతి సాహూ మన్నే ప్రకాష్ రావు గవిడి నాగరాజు. హారతి సాహూ ఇజ్జు రోతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాక్ పాలిసెట్ నిర్వహణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోటకు చెందిన లక్ష్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14న మాక్ పాలీసెట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు లక్ష్య ఫౌండేషన్ నిర్వాహకులు చీమలపాటి శర్మ, అజ్జాడ నరేష్, వెంపడాపు ఈశ్వరరావు, బందారు మోహన్, రహీమ్ షేక్ లాల్ తెలియజేశారు. గురువారం స్థానిక విలేకరులతో ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో "లక్ష్య ఫౌండేషన్" ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా శృంగవరపుకోట, లక్కవరపుకోట, కొత్తవలస, గంట్యాడ, వేపాడ, జామి మండలానికి చెందిన "ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదివిన విద్యార్థులు' మాత్రమే ఈ పరీక్ష రాయడానికి అర్హులన్నారు. ఈనెల 14వ తేదీ ఆదివారం నాడు ఎస్.కోటలో చైతన్య జూనియర్ కాలేజీలో మాక్ పాలీసెట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కర్రి పవిత్ర లహరి, మంద సత్య సాయితి ఆర్థిక సహకారంతో ఈ పరీక్ష నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ పరీక్షలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి 5,000(ఐదు వేలు), ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థికి 3,000(మూడు వేలు), తృతీయ స్థానం సాధించిన విద్యార్థికి 2,000(రెండు వేలు), నాలుగో స్థానంలో నిలిచిన విద్యార్థికి 1,500(పదిహేను వందలు), ఐదో స్థానంలో నిలిచిన విద్యార్థికి 1,000(వెయ్యి)రూపాయలు, మరియూ ఆరు నుండి పది స్థానాలు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి 500 రూపాయలు చొప్పున నగదు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు వీటితో పాటు మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటో, షీల్డ్, ధ్రువపత్రాలను అందజేస్తున్నట్లు ప్రకటించారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతి నగరం లైన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం సహాయస్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం అయింది 12 మంది నేత్ర రోగులను పరీక్షలు జరిపి 16 మందిని క్యాటరాక్ట్ శాస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు వేదిక ఇచ్చిన లైన్స్ రీజనల్ చైర్ పర్సన్ బెల్లాన లక్ష్మీ నరేన్ కు ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు సాయి రేవంత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామునాయుడు బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర -గజపతినగరం: రాబోయే సార్వత్రిక ఎన్నికలలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని ప్రశాంత ఎన్నికలకు ప్రజలు సహకరించాలని గజపతినగరం ఎస్సై మహేష్ కోరారు మండలంలోని కొత్త బగ్గామ్ గ్రామంలో బుధవారం రాత్రి ఎన్నికల నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు ఎన్నికల నేపథ్యంలో ఏ కార్యక్రమం చేపట్టిన అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సమాజ హితం కోసమేనని ముస్లిం సోదరుల దీక్షలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు చేసిన కఠోర దీక్షలు, ఉపవాసాలు సమాజ హితం కోసమేనని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. గురువారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయనకు పలువురు ముస్లిం ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపి, శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ ముస్లిము లందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల సమయంలోనే కాక ఎల్లప్పుడూ అందరితో కలిసిమెలిసి ఉండడమే తన అభిమతం అని అన్నారు. ప్రభుత్వ పథకాల మంజూరులో ఎక్కడ అవినీతి లేకుండా పక్షపాతం లేకుండా అందించినట్లు చెప్పారు. ప్రజలకు మేలైన పాలన అందిస్తున్న వైసీపీని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అందరి సహాయ సహకారాలతో ఎమ్మెల్యేగా గెలిపించినట్లయితే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హరీష్, రహీం, మున్వర్, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే ఆశయాలు అనుసరణీయం

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: అణగారినవర్గాల అభ్యున్నతికి అలుపెరగ కుండా పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి కొనియాడారు. గురువారం జ్యోతిరావు పూలే జంక్షన్ వద్ద ఆయన నిలువెత్తు విగ్రహానికి పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, నగర మేయర్ విజయలక్ష్మి, బీసీ సంఘం నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించామన్నారు. బీసీల అభ్యున్నతికి ఆయన చేసిన ఎనలేని కృషి మరువలేనిదన్నారు. అనగారిన వర్గాలను అభ్యున్నతి వైపు తీసుకెళ్లేందుకు, సమసమాజ స్థాపనకు అలుపెరగని పోరాటం చేసిన మహావ్యక్తని అభివర్ణించారు. మహిళలు కూడా చదువుకోవాలన్న ఉద్దేశంతో తన భార్య జ్యోతిబాపూలేను విద్యావంతురాలుగా తీర్చిదిద్ది దేశంలోనే తొలి ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనదేనని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బీసీల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నారని అన్నారు. అందుకే 2019లో బీసీ డిక్లరేషన్ ప్రకటించి జయహెూ బీసీ అన్న నినాదంతో బీసీ వర్గాలను ఆదుకునే ప్రయత్నం చేశారన్నారు. ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటిలో ప్రత్యేక స్థానాలను కల్పించారన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికలలో అత్యధిక స్థానాలు బీసీలకే కేటాయించారని అన్నారు. జ్యోతిరావు పూలే విగ్రహం పక్కనే జ్యోతిబాయ్ పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆ ప్రాంతమంతా ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దామని చెప్పారు. పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ బీసీల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే ఆశయాలు అనుసరణీయమని అన్నారు. బీసీల అభ్యున్నతిని కాంక్షించి ఆయన చేసిన పోరాట ఫలితమే ఈనాడు బీసీలుగా అనేక పదవులు రిజర్వేషన్లు సాధించగలుగుతున్నామని అన్నారు. వెనుకబడిన వర్గాల హృదయాలలో చెరగని ముద్రగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు నడిపేన శ్రీనివాసరావు, బొద్దాన అప్పారావు, మారం బాల బ్రహ్మారెడ్డి,గదుల సత్యలత, కెల్ల త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు

గజపతినగరం: మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం గజపతినగరం బిజెపి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఈశ్వరరావు పూలమా లవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీల అభివృద్ధి కోసం ఐక్యత కోసం నిరాడంబరంగా పోరాడిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు ఈ కార్యక్రమంలో బిజెపి గజపతినగరం మండల పార్టీ అధ్యక్షులు ఆరిశెట్టి ఏడు కొండలు బిజెపి నాయకులు లక్ష్మణ్ కే తవుడు ఎన్ ఈశ్వరరావు గోపి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా బొత్సను ఎంపీగా బెల్లానను గెలిపించాలి

చీపురుపల్లి ప్రచారంలో జెడ్పీటీసీ శిరీష

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణంలోని 138 బూత్ పరిధిలో గురువారం వైసీపీ ఇంటింటా ఎన్నికల ప్రచారం కార్యక్రమం జరిగింది. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన సీఎం జగన్‌కి ప్రజలంతామద్దతు ఇవ్వాలనిలి జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, శ్రీనివాసనాయుడు చీపురుపల్లి సచివాలయం 5 పరిధిలో 138 బూత్ పరిధిలో ఇంటింటా ప్రచారంలో పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారం భాగంగా శ్రీ కనకమహాలక్ష్మి కోలనీ, దేవాంగులవీధి, పాతకుమ్మరివీధి, పాత హరిజనవీధి, అడ్డూరి వీధి, రేగిడివీధి, రెల్లివీధి(శబరినగర్)లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. కార్యక్రమంలో విజయనగరం జిల్లా వైస్సార్సీపీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగగిరి సుధారాణి స్థానిక నాయకులు పాల్గొన్నారు. మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై ఓట్ వేసి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. చీపురుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులుగా బొత్స సత్యనారాయణ, విజయనగరం పార్లమెంట్ సభ్యులుగ బెల్లాన చంద్రశేఖర్ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయుచున్నారు. కావున మీ రెండు ఓట్లను ఒకటి ఎమ్మెల్యేకు, మరొకటి ఎంపీకు ఫ్యాను గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరినీ కోరారు.కార్యక్రమం లో విజయనగరం జిల్లా వైస్సార్సీపీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, వార్డు మెంబెర్ కుప్ప రాంబాయి, బుంగ కనకేశ్వర రావు, మిరియాల కనకరత్నం, వాసు, చంద్రశేఖర్ గుప్త, ప్రభాత్ కుమార్, అద్దురి కృష్ణ, రోబ్బి దాలయ్య, రోబ్బి బాబ్జి, దయంత్రి శ్రీను, ఆశపు శ్రీను, నారాయణ శెట్టి సోమేశ్, అశోక్, పోటోజు సన్యాసి రావు, దేశెట్టి శ్రీను, సంతోష్, శివ, బోనేల నాగేంద్ర, అద్దురి భారతీ, బుంగ సంతోష్, నాసిక వెంకటేష్, వినోద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతి రావ్ పూలే 197వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -చీపురుపల్లి: జి.అగ్రహారం ప్రజా గ్రంధాలయం వద్ద ఆశయ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా జ్యోతి రావ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ వారూ అనుకున్న లక్ష్యాలను, ఆశయాలను ఆచరణలో పెట్టడం లో జ్యోతిరావ్ పూలే దంపతులను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. స్త్రీవిద్య ను ప్రోత్సహించడం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాటం చెయ్యడం జరిగిందనీ తెలియచేశారు. ఆనాటి పరిస్థితులని ఎదిరించి విద్య ఆవశ్యకతను, ముఖ్యం స్త్రీ విద్య కోసం చాటి చెప్పడం జరిగిందనీ అన్నారు. అందులో భాగంగానే బాలికల విద్య కోసం సావిత్రి రావ్ పూలే ప్రత్యేక పాఠశాలలను ప్రారంభించడం జరిగిందనీ అన్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించడం ద్వారా సమాజంలో మార్పు తీసుకుని రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశయ సంస్థ సభ్యులు పాఠకులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే కి ఘన నివాళులు

కూటమి అభ్యర్థి పూసపాటి అదితి, ఎంపీ అభ్యర్థి కలిశెట్టి

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : జ్యోతిరావు గోవిందరావు పూలేలి గారి జయంతి సందర్భంగా గురువారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన విజయనగరం పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు, విజయనగరం కూటమి అభ్యర్థి లిపూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ లిపూలేలి మహారాష్ట్రకు చెందిన భారతీయ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త మరియు రచయిత. అతని పని అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన మరియు మహిళలు మరియు అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషితో సహా అనేక రంగాలకు విస్తరించిందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

రంజాన్ వేడుకల్లో ఎన్‌డిఏ అభ్యర్థి కిమిడి

విశాలాంధ్ర-చీపురుపల్లి: రంజాన్ శుభదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి, చీపురుపల్లి నియోజకవర్గ ఉమ్మడి టీడీపీ అభ్యర్థి కిమిడి కళా వెంకటరావు స్థానికంగా ఉన్న ముస్లిం సోదరలను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో యువ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు, మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు. రౌతు కాము నాయుడు, ఆరతి సాహూ, గవిడి నాగరాజు, మన్నే ప్రకాష్ రావు, విసినిగిరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ మత్స్యనారాయణ స్వామి వేడుకలు

విశాలాంధ్ర-భోగాపురం: మండలం లో మత్స్యకార గ్రామాలలో గురువారం శ్రీమత్స్యనారాయణ స్వామి వేడుకులను ఘనంగా నిర్వ హించారు. చేపల కంచెరు గ్రామంలో శ్రీ మత్స్యనారాయణ స్వామికి గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ మత్స్య నారాయణ స్వామి కృప తో అందరు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, మత్స్యకార సంక్షేమ సమతి సభ్యులు పాల్గొన్ని వేడు కలు నిర్వహించారు.

గాయపడ్డ మహిళకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన రామతీర్థం గ్రామంనకు చెందిన మామిడిపాక లక్ష్మి విజయనగరం వస్తూ ఆటో ప్రమాదంలో గాయపడింది. ఆర్థిక ఇబ్బందులులో ఉన్న కుటుంబ సభ్యులకు గురువారం స్థానిక శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద జిల్లా ఆర్యవైశ్య మిత్రులు గ్రూప్ రూ17,000/-లు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ అధ్యక్షుడు శ్రీ అలివెల్లి శేఖర్, కార్యదర్శి డిమ్స్ రాజు, కోశాధికారి సముద్రాల నాగరాజు, జిలా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కుమ్మరిగుంట శ్రీనివాసరావు, దుడ్డు కామేష్, పెంటపాటి కామరాజు, ఏ.వి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతా : స్వతంత్ర అభ్యర్థి రామకోటి

విశాలాంధ్ర -శృంగవరపుకోట: తనను ఎమ్మెల్యేగా గెలిపించినట్టయితే నియోజ కవర్గ పరిధిలోని సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి పాటు పడతానని స్వతంత్ర అభ్యర్థి కొట్యాడ లోకాభి రామకోటి హామీ ఇచ్చారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ఎస్.కోటలోని ముస్లిం సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామకోటి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. ఒకసారి స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యే బరిలో నిలుస్తున్న తనకు యువకులు, మహిళలు, పెద్దలు మద్దతు ఇవ్వాలని కోరారు.